## హామీలను వందశాతం నెరవేరుస్తా : కడియం



ప్రజాపక్షం/జఫర్‌గఢ్:నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను వందశాతం నెరవేరుస్తానని, ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డితో రూ.800లకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానన్నారు. రూ.800 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసి అధిక నిధులు మంజూరుచేసిన సీఎం రేవంత్‌రెడ్డికి మనమందరం ఘనస్వాగతం పలకాలని, బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్‌రావు, నాయకులు బ్రహ్మారెడ్డి, అన్నబోయిన బిక్షపతి, రాజు, సుదర్శన్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సుధాకర్, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 12 మార్చి, 2025 | పేజీలు : 08


## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజాపక్షం/పరకాల : రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళ వారం పరకాల పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పరకాల,నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు 200 కోట్ల నిధులు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి ధన్యాదములు తెలిపారు.సిఎం అర్ ఎఫ్ పేద ప్రజలకు వరమన్నారు.ఈ కార్యక్రమంలోఆర్డిఓ డాక్టర్ కె నారాయణ, ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్, రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం ప్రభుత్వానికి రెండు కళ్ళు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :విద్య, వైద్య రంగాలు ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని, పేద, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన భూపాలపల్లికి అవకాశం లభించింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ. 200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. కాగా, రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేసినట్లు చెప్పారు.

**ఎమ్మెల్యేను సన్మానించిన గాజర్ల అశోక్**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నిధులు కేటాయించడానికి అహర్నిశలు కృషి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బేట రమేష్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, రామినేని రవీందర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, పిప్పాల రాజేందర్, బుర్ర కొమరయ్య, సాంబమూర్తి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, మహేందర్, తోట రంజిత్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ లక్ష్యాలను సాధించేందుకు

## ధైర్యంగా ముందుకెళ్లాలి




పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి

ప్రజాపక్షం/తొర్రూరు : తొర్రూరు మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో గొప్ప ప్రగతి సాధించిన మహిళలను సన్మానించడం ద్వారా సమాజంలో మహిళా సాధికారత, వారి కృషిని అభినందించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా మణులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ సమాజానికి నిలువెత్తు ప్రేరణ పురుషుల కంటే తక్కువ కాకుండా, అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని, ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలి, ఎలాంటి అడ్డంకులైనా ఎదుర్కొని, విజయాన్ని సాధించగలరని సూచించారు.ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని, మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్కరణలకు తోడ్పాటు – సమాజంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో తరువాయి 2లో

## కళ్లుండి చూడలేని కబోది హరీశ్ రావు


వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధిని కళ్లుండి చూడలేని కబోది హరీష్ రావు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అబద్ధాన్ని నిజం చేయటంలో కేటీఆర్,హరీష్ దిట్ట అని, కోవర్టు రాజకీయాలు చేసి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు అన్నారు.పోరాటాలు,ఉద్యమాల పేరుతో పబ్బం గడపడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని,బీజేపీ పార్టీకి కొమ్ముకాసే మీరు ఆత్మగౌరవం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ఉద్యమాల వరంగల్ జిల్లా,సమైక్య జిల్లాను మీ రాజకీయ ఉనికికోసం 6 జిల్లాలుగా విభజించి నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ సభ పేరుతో ఆలీబాబా చోర్ ముఠా జిల్లాకు వస్తున్నదని విమర్శించారు.రాష్ట్ర స్థాయి నాయకత్వం లేకపోయినా వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారని,ప్రజలను మోసం చేయడానికి సభ పేరుతో దొంగల బ్యాచ్ వస్తున్నా ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటారని అన్నారు. వరంగల్ వచ్చిన ప్రతిసారి మమ్మల్ని మాటలతో మోసం చేశారని,ఇచ్చిన మాటలకు కట్టుబడి ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మాది అని అన్నారు.దళిత బంధు పేరుతో,ట్రాక్టర్ ల పేరుతో,ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసింది మీరు కాదా..అని, నేడు నగరంలో దీన్దయాల్ నగర్,పెద్దమ్మగడ్డ,సమ్మయ్య నగరాల్లో అభివృద్ధి చూడండి..చేసేది తప్పులుచెప్పేది గొప్పలుగా హరీష్ వ్యాఖ్యలున్నాయని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుస్తారని అనడం మానేసి ఎంపీ ఎన్నికల రిజల్ట్ పై సమీక్ష చేసుకోవాలని సూచించారు.ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెరుమాండ్ల రామక్రిష్ణ, బంక సరళ, సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి వరం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఏదేంటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఓ వరం లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 43 మంది కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.43,04,988/ విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, మహిళలను కోటేశ్వర్లు చేయాలనే గొప్ప లక్ష్యంతో సోలార్ ప్లాంట్, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణమే కాకుండా ఆర్టిసి బస్సులకు మహిళలకు ఓనర్లను చేసి అప్పజెప్పే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, రామినేని రవీందర్, తోట రంజిత్, మహేందర్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భూపాలపల్లి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల సౌకర్యార్థం నాణ్యమైన భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ తరహా క్యాంటీన్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా మహిళలకు ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే క్యాంటీన్‌లో అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ విజయలక్ష్మి, కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ నవీన్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, రామినేని రవీందర్, పిప్పాల రాజేందర్, బుర్ర కొమరయ్య, సాంబమూర్తి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, మహేందర్, తోట రంజిత్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భూమి యజమానులకు ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**ల్యాండ్ రెగ్యులైజేషన్ పథకం క్రింద 25శాతం రాయితీతో భూమి ఎల్ఆర్ఎస్ చేయించుకోవాలని మహబూబాబాద్ మున్సిపల్ కమీషనర్ రవీందర్ తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఈనెల 31లోపు ఆన్‌లైన్ పూర్తి చేసుకుని 25శాతం రాయితీ పొందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న 30మంది యజమానుల్లో 15మందికి సోమవారం ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, మేనేజర్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటలకు పరిహారం ఇవ్వాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎండిన వరిపంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎండీ జాఫర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ముందు చూపు లేకపోవడంతో దేవాదుల ప్రాజెక్టులను నీళ్లతో నింపకపోవడంతో గ్రామాలలో చెరువులు, కుంటలు నింపకపోవడం వల్ల బోర్లు బావులు ఎండిపోయి రైతులు వేసిన పంటలు ఎండిపోయి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రడపాక సత్తయ్య, మంద బుచ్చయ్య, రాములు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని మలేరియాను అరికట్టాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మలేరియాను అరికట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతిల ఆదేశాల మేరకు ఖానాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని పెద్దమ్మ గడ్డ తండాలో మలేరియా పాజిటివ్ వచ్చినందున మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి మలేరియా కిట్ల ద్వారా రక్త పరీక్షలు చేయడం జరిగింది. రక్తపూతలు సేకరించారు. జ్వరం ఉన్నవారికి మెడిసిన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్(మలేరియా) నాగయ్య విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా మొదలవు వ్యాధుల వ్యాప్తి చెందుతాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా వ్యాధి ఎనాఫిలస్ ఆడ దోమల ద్వారా మానవ శరీరంలోకి ప్లాస్మోడియం వలన జీవులు ప్రవేశించడం ద్వారా వ్యాప్తి చెందు వ్యాధి అని జ్వరం చలి వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం తలనొప్పి రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు వచ్చి జ్వరం వచ్చి తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు. పై లక్షణాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, నిల్వ ఉన్న చోట వాడిన వేస్ట్ ఆయిల్ చల్లాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని నీటి నిలువలు ఉంటే తొలగించాలని సెప్టిక్ ట్యాంక్ గాలి గొట్టాల కుమేష్‌లు బిగించాలని పనికిరాని పాత కూలర్లు, టైర్లు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు తీసివేయాలని కోరారు. అన్ని ఇండ్లకు స్ప్రే చేయించాలని సబ్ యూనిట్ ఆఫీసర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద అజయ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగులకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించడం హర్షణీయం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రాష్ట్రంలో రోజు రోజుకు బిసిలో వస్తున్న రాజకీయ చైతన్యాన్ని చూసి అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎంపికల్లో సామాజిక న్యాయం పాటించడం జరిగిందని బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాల ఆదరణ, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలు ఓటు బ్యాంకుతో సంఘటితం కావడం, బిసిలు నిరంతరం ఉద్యమించడన్ని గమనించిన అధికార కాంగ్రెస్ పార్టీ మూడు ఎమ్మెల్సీ స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు, టిఆర్ఎస్, సిపిఐ కూడా బిసి అభ్యర్థులను ప్రకటించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ చరిత్రలో మొదటిసారి అగ్రకుల అభ్యర్థులు లేకుండా అన్ని పార్టీలు పోటీపడి బడుగులకు అవకాశం కల్పించడం శుభపరిణామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపికలో 100 శాతం అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా ప్రకారం వారికి సీట్లు కేటాయిస్తేనే అన్ని పార్టీలకు రాజకీయ మనుగడ ఉంటుందని, బిసిలను విస్మరిస్తే ఫలితాలు తారుమారు కాక తప్పదని అన్నారు. అన్ని పార్టీల నుండి ఎంపికైన కొత్త ఎమ్మెల్సీ అభ్యర్థులకు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోజురోజుకు పెరిగిపోతున్న అధికార పార్టీ నాయకుల అరాచకాలు

### బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేటలో రోజురోజుకు అధికార పార్టీ నాయకుల అరాచకాలు పెరిగిపోతున్నయని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత , నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు, కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా పోలీసులు నిలవడంతో అదే పనిగా రెచ్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో సిపికి లేఖలు రాసిన, మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని, పోలీసులు, రెవిన్యూ, మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నతానయన్నారు. 10 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు ఆశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరమన్నారు.

## ప్రతి మహిళ లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సాధికారత అనేది కుటుంబాల అభివృద్ధికి పునాది – మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా వేట ఫౌండర్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకను మహిళల ప్రగతికి అంకితం చేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. వేట ఫౌండేషన్ మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని, వారికి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మద్దతు వంటి సేవలు అందిస్తామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలి అని, అందుకు కుటుంబం, సమాజం అందరూ సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు మరింత సహాయం చేయడానికి వేట ఫౌండేషన్ సిద్ధంగా ఉంది అని, మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు..ఈ వేడుకలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వేట సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, విద్యార్థినులు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ యూనివర్సిటీలో వ్యూహ 2025



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో ఉన్న ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వ్యూహ 2025 ఘనంగా ప్రారంభించారు. రెండు రోజుల పర్వానికి విద్యార్థులు, అధ్యాపకులు, ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులు, ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఛాన్సలర్, స్థాపకుడు వరదారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. కనీస వనరులతో మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రారంభించారన్నారు. విద్యార్థి కార్యక్రమాలు వారికి నాయకత్వ నైపుణ్యాలను, వ్యవస్థాపక ఆలోచనలు నేర్పుతాయన్నారు. విద్యార్థులు మెరుగైన వ్యాపార వ్యూహాలను అభివృద్ధి చేసేందుకు నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఈ ఫ్లాట్‌ఫాం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శివ భాస్కర్ నేతి లీడ్ బిడ్ మేనేజ్‌మెంటు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్డ్, డాక్టర్ రమేశ్, స్కూల్ ఫర్ బిజినెస్ డీన్ డాక్టర్ సుమన్‌కుమార్, హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు స్కూల్ ఆప్ బిజినెస్ డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**ప్రజాపక్షం/ కమలాపూర్:**ఎమ్మార్పీస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వారి ఆధ్వర్యంలో దీర్ఘకాల అభ్యర్థలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్లి రాజు మాదిగ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా, మండల నేతలు ముత్యాల రమేష్ మాదిగ, చిలువేరు సంపత్ మాదిగ, ఇసంపల్లి రమేష్ మాదిగ, ఇసంపల్లి రాజు కుమార్ మాదిగ, శనిగరపు జనార్ధన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బేస్‌బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:బేస్‌బాల్ క్రీడలో పాఠశాల విద్యార్థులు రాణించాలని, మరిన్ని పతకాలు సాధించాలని కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగిన బేస్‌బాల్ సబ్‌జూనియర్స్ పోటీల్లో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయిలో రన్నరప్‌గా నిలవడం పట్ల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. క్రీడలకు తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని, జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు తాను ప్రోత్సాహకాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఖాళీ సమయంలో పాఠశాలలో బేస్‌బాల్ క్రీడ ప్రాక్టీస్ చేయాలని, క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాల విద్యార్థులను జాతీయస్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతూ అలసోసియేషన్ ఆధ్వర్యంలో బేస్‌బాల్ గ్లౌజ్, బాల్‌ను పాఠశాలకు అందజేసినందుకు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి కల్లూరి ప్రభాకర్‌ను ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాకు సాధించిన రన్నర్స్‌కప్‌ను పాఠశాల క్రీడాకారులు ప్రిన్సిపాల్‌కు చూపించి సంబురపడ్డారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బేస్‌బాల్ క్రీడలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, పాండురంగ దుర్గాప్రసాద్, పిడి లలిత,శ్రీదేవి, రమేష్, చంద్రమోహన్, వీరబాబు, పూర్ణచందర్, చంద్రశేఖర్, సోమయ్య, పార్థసారథి, కృష్ణ, విజయకుమారి,యాకయ్య, వీరప్రకాష్,నాగరాజు, ఫిలిప్,శ్వేత, రేఖ, సురేందర్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుమలికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



ప్రజాపక్షం/పర్వతగిరి: పర్వతగిరి మండల పరిధిలో ని రోళ్లకల్లు తండాకు చెందిన బానోతు సువలి సోమవారం గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుగ్యాల వసంత రావు సోమవారం ప్రమాదశాత్తు చెరువులో పడి మృతిచెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, గ్రామాధ్యక్షుడు ముదురుకోళ్ల రమేశ్‌తోపాటు మండల, గ్రామ నాయకులుపాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా కేంద్రంలోని పెట్రోల్ పంపు దగ్గర రోడ్డుకు ప్రమాదాల కారణమైన గుంతలు ఏర్పడడంతో అటు వెళ్లే ప్రయాణికులకు వాహనంలో ఇబ్బందికరంగా మారడం జరిగింది. దీనివల్ల ప్రమాదాలకు జరిగేందుకు ఆస్కారాల ఎక్కువగా ఉన్నందువలన అక్కడగా ఉండే ప్రయాణికులు, అక్కడ ఉండే స్థానికులు హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి, తక్షణ స్పందించి మున్సిపల్ సిబ్బందితో ప్రమాదం కారణమైన గుంతలను కాంక్రీట్ తో గుంతలను పూడ్చడం జరిగింది.దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై యుగంధర్, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్, కానిస్టేబుల్ మధు , హోంగార్డు తిరుపతి గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.



## గూడూరులో విద్యుత్ అధికారుల పొలం బాట



ప్రజాపక్షం/ కమలాపూర్:రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ కమలాపూర్ ఏఈ రాములు ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలంబాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రాములు, అధికారులు, సిబ్బంది, వంగిపోయిన స్తంభాలను సరిచేరి చెడిపోయిన కెపాసిటర్లు బిగించారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ రాములు మాట్లాడుతూ.... రైతులు విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మత్తులు చేయవద్దన్నారు. సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాలను విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయినా విద్యుత్ శాఖ వాహనంలోనే తీసుకెళ్ళి మరమ్మత్తులు చేసి ఇస్తామని తెలిపారు. ప్రతి రైతు అధికారికంగా కనెక్షన్ తీసుకొని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు పొలాల్లోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని, తద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఏఈ రాములు, కమలాపూర్ లైన్‌మెన్ మహేందర్ రెడ్డి, లైన్‌మెన్ శ్రీనివాస్, ఏఎల్ఎం లు విద్యాసాగర్, మల్లం రాజు, రాంబాబు, వెంకటేష్, కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరువు హత్యకు పాల్పడితే భారీ మూల్యం తప్పదు

డిబిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్

ప్రజాపక్షం/హసన్ పర్తి : పరువు హత్యకు పాల్పడితే భారీ మూల్యం చెల్లించక తప్పదు అని డిబిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరువు హత్య కేసులో ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు, కుల అహంకారులకు, పరువు హత్యలకు పాల్పడే వ్యక్తులకు చెంపపెట్టు లాంటిదని తెలియజేస్తుందని, ఈ పరువు హత్య ద్వారా చంపబడిన ప్రణయ్ కుమార్ కుటుంబం చంపించబడిన మారుతి రావు కుటుంబం, సుఫారి గ్యాంగ్ భారీ మూల్యం చెల్లించుకుందని తెలిపారు. ఈ కేసు విచారణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించారని, న్యాయస్థానం సరైన తీర్పు వెలువరించిందని, ఈ కేసు ద్వారా చట్టంపై, న్యాయ స్థానాలపై గౌరవం పెరిగిందని డిబిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతురమేష్ కుమార్ అభిప్రాయపడ్డారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రాజు



ప్రజాపక్షం /ఎల్కతుర్తి : ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అణగారిన ప్రజల సామాజిక విముక్తి ప్రదాతలైన మహాత్మ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్ ల జయంతి మాసమైన మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించే జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బొంకూరి రాజు మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా బలహీన వర్గ ప్రజల్ని ఏ విధంగా అణచివేశారో పీడించారో మళ్లీ ఇప్పుడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అంతే దోపిడీ అణిచివేత కొనసాగిస్తున్నారని, అగ్రవర్ణ పాలకవర్గాలు కుల వ్యవస్థ పై శాస్త్రీయ పరిశోధన చేసి కుల అంతరాలు దోపిడి పీడన నుండి విముక్తి కలగాలంటే విద్య మాత్రమే ఆయుధమని గుర్తించి సమ సమాజ స్థాపనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతిగా కృషిచేసిన సామాజిక సాంస్కృతిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే, దోపిడీ లేని శాంతియుత సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి మార్గం చూపిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమాన్ని కొనసాగించి భారత రాజకీయాలలో పెను భూకంపాన్ని సృష్టించిన బహుజన రాజ్యాధికార మార్గదర్శి మాన్యశ్రీ కాన్షీరామ్ మన ఓటు మన ప్రభుత్వం అని బహుజన ప్రజలందరినీ చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన మహనీయుల ఉద్యమాన్ని పునర్జీవింపజేస్తూ స్వరాజ్య స్థాపనకు సబ్బండ వర్గాల ప్రజలకు సాంస్కృతిక సామాజిక రాజకీయ చైతన్యం కల్పిస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నదని, ప్రజల మౌలిక అవసరాలైన నాణ్యమైన ఉచిత విద్య ఉచిత వైద్యం యువతకు ఉపాధి అవకాశాలు అర్హులైన వారందరికీ ఒక ఎకరం సాగు భూమి మరియు నాలుగు గదుల ఇల్లు సాధన కొరకై నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వేముల కృష్ణకర్,వివిధ సంఘాల నాయకులు ఎండి షరీఫ్, నితిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుష్‌పుల్ ట్రైన్‌ను పునరుద్ధరించాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: కాజీపేట నుంచి డోర్నకల్ మీదుగా విజయవాడ వెళ్లే పుష్‌పుల్ మెమూ ట్రైన్‌ను పునరుద్ధరించాలని ప్రయాణికులు వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ప్రయాణికులకు అప్ అండ్ డౌన్ చేసే ఉద్యోగులకు, చిరు వ్యాపారులకు ఎంతో సౌకర్యంగా ఉండే పుష్‌పుల్ ట్రైన్‌ను కుంభమేళా జరుగుతున్న నేపథ్యంలో అక్కడికి పంపించడం వల్ల ట్రైన్ రద్దుచేసినట్లు గతంలో రైల్వే అధికారులు తెలిపారు. కుంభమేళా ముగిసి 15 రోజులు అయిపోయింది. అయినా పుష్‌పుల్ రైలును నేటికి పునరుద్ధరించలేదని ప్రయాణికులు తెలిపారు. మూడవ లైన్ పనులు కొనసాగుతున్నాయని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా పుష్‌పుల్ రైలును పునరుద్దరించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరారు.

## మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి




ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : మహిళా అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజాస్వామిక రచయితల సంఘం అనిశెట్టి రజిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఫోరం, ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో జ్యోతి రమణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అనిశెట్టి రజిత, టిపిఎఫ్ రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు సుమ, రాజకొమురమ్మలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళల విద్య కోసం అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. మహిళలు చైతన్యవంతులైతేనే ఈ దేశం, సమాజం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు వీరస్వామి, ఉపాధ్యక్షుడు వెలిశోజు రామ మనోహర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు, సదానందం, గౌరవ అధ్యక్షుడు తుమ్మ వీరయ్య, హన్మకొండ సహ అధ్యక్షుడు సమ్మారెడ్డి, పెన్షనర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీరంగస్వామికి సారస్వత పరిషత్తు పురస్కారం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : తెలంగాణ సారస్వత పరిషత్తు వారి ధర్మనిధి పురస్కారాన్ని హనుమకొండ జిల్లాకు చెందిన ప్రముఖ విమర్శకులు, రచయిత, కవి, శ్రీలేఖ సాహితి అధ్యక్షుడు డా క్టర్ టి.శ్రీరంగస్వామికి ప్రకటించారు. నారపరా జు రాఘవసీత ధర్మనిధి పురస్కారం ఈ నెల 18న సాయంత్రం తె లంగాణ సారస్వత పరిషత్తు సభాప్రాంగణంలో అందిస్తున్నట్టు ప రిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.డాక్టర్ టి.శ్రీరంగస్వామిని జిల్లాకు చెందిన అరసం నాయకులు,పలువురు అభినందించారు.

## ఎస్‌సి వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలి

ప్రజాపక్షం/ధర్మసాగర్:తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ అన్నారు.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో ఎస్సి వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలని ధర్మసాగర్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ రిలే దీక్షలు మూడోవ రోజుకు జరుకున్నాయి. ఈసందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మట్లాడుతూ.ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ వన్ తదితర ఉద్యోగ నియామకాలు విడుదల చేయాటం సరియైనది కాదని అన్నారు.వేంటనే ఎస్సి వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమములో పుట ప్రశాంత్,మాదాసి యాదగిరి. జాలింగాపు సారయ్య,మాచర్ల బాబు,రాజుపాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు వరంగల్ తన బృందం చే ఒక ప్రైవేట్ హాస్పిటల్లో సంభవించిన మాతృ మరణముల గురించి తెలుసుకొని వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తున్నామని తెలిపారు. ఎక్స్పర్ట్ కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలిపినారు అదేవిధంగా ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ అపోలో ఎన్ఎస్ఆర్ వైస్ హాస్పిటల్ లలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది అనంతరం మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్లినిక్‌లు, పోలీక్లినిక్కులు, హాస్పిటల్స్ నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. జిల్లాలోని అన్ని క్లినిక్‌లు, పోలీ క్లినిక్‌లు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, నేత్ర క్లినిక్‌లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్‌లు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ, సీస్ చేయటము జరుగుతుందన్నారు. ఆర్ఎంపి, పీఎంపిల పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు. ప్రతి వైద్యుడు కూడా "ప్రిస్క్రిప్షన్ క్లియర్గా" మాత్రమే వ్రయాలని కోరారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్, హాస్పిటల్స్, ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన డిప్యూటీ అనిల్ కుమార్, మనోజ, ఎల్ డి కంప్యూటర్ నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనె ఆమలు చేయాలని (పివైఎల్ )ప్రగతి శీల యువ జన సంఘం మహబుబాబాద్ జిల్లా అధ్యాక్షులు ఎరుకోండ ప్రవీణ్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో అయాన మాట్లడుతు కాంగ్రెస్ ఎన్నికల ముందు రాష్ట ప్రజలకు అనేక వాగ్ధానాలు చేసి నేడు వాటిని అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందిదని విమర్శించారు.రుణమాఫి విషయంలో సాంకేతిక కారణాలు సాకుగా చూపి సగం మంది రైతులకు రుణమాఫి కాలేదన్నారు.రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని 12000కుదించి నేటి నేటికి రెండు ఎకరాల వరకు కూడా పూర్తిగా ఇవ్వలేక పోయారని విమర్శించారు.గ్రామల్లో నేటికి రేషన్ కార్డులు,ఇల్లస్థలాలు,ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం కోనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మి నేటికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు.ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగత సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం లేదని పేర్కోన్నారు.సమస్యలు పరిష్కారం కోసం పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందని దీనికి అందరు సహకరించాలని కోరారు.

## మతిస్థిమితం లేక తప్పిపోయిన మహిళ అచూకీ గుర్తింపు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మతిస్థిమితం లేని ఓ మహిళ భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో సంచరిస్తుందని స్థానికులు సమాచారంతో పోలీసులు స్పందించారు. అక్కడకు చేరుకున్న ముల్కనూర్ పోలీసులు ఆమె నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర తండా చెందిన సభావత్ జిజాలి గుర్తించారు. మహిళ మతిస్థిమితం లేక హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామం చేరుకుందని చెప్పారు. ఆమె చెప్పిన వివరాలతో నాగర కర్నూల్ పోలీసులను పోన్ ద్వారా ఆరాతీసారు. కొన్ని రోజుల క్రితమే జిజాలి పేరుతో ఓ మిస్సింగ్ కేసు నమోదైందని తెలుసుకున్నారు. అక్కడ పోలీసుల సహకారంతో మహిళకు సంబంధించిన వివరాలు సేకరించారు. అమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రేపు ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు యువజన సంఘాలు, కార్మిక సంఘంల నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)రౌండ్ సమావేశం మంగళవారంవరంగల్ జిల్లా ఉర్సు గుట్ట స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు యువజన సంఘాలు, కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరురి కుమార్, సిఐటియు నాయకులు సింగారబాబు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వల్లదాసి దుర్గయ్య,ఎఐఎడబ్యాలు జిల్లా అధ్యక్షుడు నమ్మిన స్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి నిధులు కేటాయించకుండా పాలకులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యారంగం కీలకం అని చెప్పిన కెసిఆర్ తన పదేళ్ళ పాలనలో విద్యారంగాన్ని తీవ్ర విధ్వంసంచేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి వి ద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి హామీని ఇచ్చిందని, తను ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## భూ దందాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం / నర్సంపేట :** నిబంధనలను అతిక్రమించి భూ దందాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనర్హుల స్వాధీనంలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భాంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్డ్ భూములలో భూ దందాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్న వ్యక్తుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణం జనాభాపరంగా పెరిగి మునిసిపాలిటీ గా అవతరించిందని కానీ పేదలకు నివసించడానికి నిలువ నీడ లేక వేలాది కుటుంబాలు కిరాయి చెల్లిస్తూ జీవిస్తున్నారని మరోవైపు పేదలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారాన్ని అండగా చేసుకొని చట్టాలను నిబంధనలను అతిక్రమించి ఏం చేసినా చెల్లుతుందిలే అన్నట్లుగా వ్యవహారిస్తూ ఎలాంటి హక్కులు లేకపోయినా ప్రభుత్వ అసైన్డ్ భూములలో హద్దు రాళ్లు పాతుతూ మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్నారని ఆయన వివరించారు. భూకబ్జా దారులు భూమి తమదంటే తమదంటూ గొడవలు పడుతూ లేనిపోని శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్నారని దీంతో చుట్టుపక్కల ప్రజానీకం భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 111, 702, 813, 204 తదితర ప్రభుత్వ అసైన్డ్ భూములు యదేచ్చగా క్రయవిక్రయాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగంకు ఫిర్యాదు లు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషూక్, గజవెల్లి జగపతి, నకినబోయిన మహేష్, అశోక్ ,మాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మండలంలో గ్రామ గ్రామాన బీజే పీపార్టీ బలోపేతానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి భారతీయ జనతాపార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరారు. నర్సంపేట మండలం గుంటూరుపల్లె గ్రామ పంచాయితీ భీమ్లా నాయక్ తండకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు లావుడ్య శివ, లావుడ్య శంకర్, గుగులోతు సుమన్, బానోతు ప్రీతం, బానోత్ దేవేందర్, మాలోత్ రాజు, బానోత్ సురేష్, గుగులోతు దేవేందర్, తదితరులు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, యువ మోర్చ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, భట్టు మధన్, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట హౌసింగ్‌బోర్డ్ నూతన కమిటీ ఎన్నికల

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:**మానుకోట హౌసింగ్ బోర్డ్ నూతన కమిటిని స్థానిక కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ వాసుల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి జయపాల్‌రెడ్డి, కోశాధికారిగా బానోతు కాసిం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అద్యక్షులు కట్ల వెంకన్నమాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానన్నారు.తనమీద ఎంతోనమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి కాలనీ అభివృద్ధికి కృషి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. హౌసింగ్‌బోర్డు సభ్యులు అందరినీకలుపుకుని కాలనీలో అన్ని సమస్యలు పరాష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## రాష్ట్రీయ అవిష్కర్ సప్తహ్‌పై అవగాహన

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** మండలంలోని దాట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాష్ట్రయ అవిష్కర్ సప్తాహ్ 2024–2025 కార్యక్రమంలో భాగంగా మిషన్ భగిరథ ఎఈ రాకేష్ అద్వర్యంలో విధ్యార్థులకు మంగళవారం అవగాఇహన కల్పించారు.ఈ సందర్భంగా అయాన మాట్లడుతు ప్రతి ఒక్కరు సామాజిక భాద్యతగా మొక్కలు నాటలని,తద్వారా వర్షలు వచ్చే ఆవకాశాలు ఉంటాయని ,కురిసిన వాన నీటిని,వాడిన వృధా నిటిని వ్యర్థం కాకుండా నీటి గుంతలను ఏర్పటు చేయాల్సిన అవసరం ఉందాన్నారు. నీటిని రక్షించి భూగర్బ జలాలను పెంచవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోమ్మవరపు కృష్ణయ్య, విజయ్ కుమార్,స్వప్న,ప్రేమ్ కుమార్,సాయి కుమార్ ,రోసీణి ,యాక స్వామి,మాధవి,విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పెన్షన్ డబ్బుల కోసం కొడుకుల వేధింపులు

**ప్రజాపక్షం/ కమలాపూర్:**గౌడ కులవృత్తి చేస్తూ చదువు పై ఆసక్తి పెంచుకోని ఉద్యోగం సాధించి ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్ధి ఆదర్శంగా నిలిచిన ఆ ఉపాధ్యాయుడు రిటైర్డ్ అయ్యాక వారి కుమారులు పెన్షన్ డబ్బుల కోసం వేధిస్తున్నట్లు మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి పిల్లలు నారాయణ చెప్పే మాటలు పలువురికి కంటతడి పెట్టిస్తున్నాయి. నారాయణ మాటలు పలువురికి కంటతడి పెట్టిస్తున్నాయి. నారాయణ తెలిపిన వివరాల ప్రకారం తనకు నలుగురు కుమారులు ఉన్నారని పెన్షన్ డబ్బుల కోసం తనను వేధిస్తున్నట్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను చిన్నతనం నుంచి కష్టపడి ఉద్యోగం సంపాదించుకోని తన పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్ధి తాను సంపాదించిన 16 ఎకరాల భూమిని అందరికి సమానంగా పంచాలని ప్రస్తుతం పెన్షన్ డబ్బుల కోసం ముగ్గురు కుమారులు వేధిస్తున్నట్లు తెలిపారు. ఆ రిటైర్డ్ ఉపాధ్యాయుని ఇంట్లో నుంచి కూడా వెళ్ళే కొట్టారని చెప్పారు. తన కున్న మరో రెండు ఎకరాల భూమిని నా కొడుకులకు ఇవ్వను అని చెప్పారు. వేధింపుల నుంచి తనను కాపాడాల్సిందిగా నారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సివర్గీకరణ తరువాతనే నియామకాలు చేపట్టాలి

**ప్రజాపక్షం /నర్సంపేట :** ఎస్సీవర్గీకరణ తరువాతనే నియామకాలు చేపట్టాలని ప్రజా ఫ్రంట్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమార్ అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పాత గ్రౌండ్ లో రిలే నిరహార ధీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ నిరసన దీక్షలకు సభాధ్యక్షులుగాదళితరత్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రజా ఫ్రంట్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమార్, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ లు నిరసన దిక్షణనిర్దేశించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగుల భర్తీ ప్రక్రియను చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నాడే వర్గీకరణ చేశాకే ఉద్యోగ భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మాట నిలబెట్టుకోవాలన్నారు. గ్రూప్ 1, 2, 3 పాటు ఇతర ఉద్యోగ నియామకాలను వర్గీకరణ తర్వాతేనేచేపట్టాలన్నారు. చింతం సిద్ధూ, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బాబు, రాజు యాదవ్, విహెచ్పివరంగల్ జిల్లా అధ్యక్షులు వినయ్, తెలంగాణ ఉద్యమ నేత సింగ్, ప్రవీణ్, కిషోర్, రాజు ,యాకయ్య, రత్నం, సంజీవ, కుమార్, సరోజన, సాంబలక్ష్మి ,స్వరూప తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేసిన మాజీమంత్రి హరీష్‌కు అవినీతి అంటగడతారా...?

తెలంగాణ తెచ్చిన మాజీ సిఎం కెసిఆర్ ను విమర్శించడం తగదు

అభివృద్ధి చూడలేక...

గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ వారసులు

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ సాధించిన మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంలో గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన మాజీ మంత్రి హరీష్ రావుకు అవినీతి అంటగట్టడం తగదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ వారసులు బిఆర్ఎస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కొసరు పనులను పూర్తి చేయడంలో దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నేతలకు ఆయన హితవు పలికారు. అయితే సిద్దిపేట జిల్లాకు తలమానికమైన రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో తాగునీరు, సాగునీటి సమస్యలకు పరిష్కారం లభించగా, ఎర్రటి ఎండల్లో గోదావరి జలాలను పారించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. కాగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయాల్సిన వారు తమపై నిందలు మోపడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర మిగిలిపోయిన నిర్వాసిత ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ నేతలు సంస్కారహీనులుగా మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. కళ్ళు ఎదుట పంటలు ఎండిపోతున్నప్పటికీ పొలాలకు సాగునీరు అందించని దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తేవాల్సిన కాంగ్రెస్ నేతలు తమపై బూతు పురాణం మొదలు పెట్టినట్లు తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వం గజ్వేల్ కు మంజూరి చేసిన రూ 180 కోట్లను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గజ్వేల్ అభివృద్ధిపై కాంగ్రెస్ నేతలు దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించాలని వివరించారు.



## సిపిఐ పార్టీకి ఎమ్ఎల్సి ఇవ్వడం అభినందనీయం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఎమ్మెల్యేల కోటాలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ల తరపున ఉమ్మడి అభ్యర్థిగా బలపరిచిన నీల కంటి సత్యం నామినేషన్ వేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో నీల కంటి సత్యం ను, మెదక్ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఖాలేక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖాలేక్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా కార్యదర్శి గా పనిచేస్తున్న సత్యం కు సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. సత్యం నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని అటువంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు సిపిఐ కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను సిపిఐ పార్టీ ఎప్పుడు మరవదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజా గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇసాక్ అహ్మద్, మహిళా సమైక్య విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ నియోజకవర్గానికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు 200 కోట్ల రూపాయలను ఈ ప్రాంతానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంజూరు కు కృషి చేయడంతో మంగళవారం నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడుపాయల వన దుర్గ మాతకు, మెదక్ చర్చికి నిధుల మంజూరు కుఎమ్మెల్యే కృషి చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యంగ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, వెంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, కొమ్మటసత్యనారాయణ, పంజా మహేందర్, నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, సామల మహేశ్, సూరారాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి టియుడబ్ల్యూజే నాయకుల సన్మానం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో మంగళవారం ఏడుపాయల క్షేత్రంలో జర్నలిస్టు నాయకులు అమ్మవారిని దర్శించుకుని నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు శంకర్, దయాళ్ చారీ, జర్నలిస్టుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నాగరాజు, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు సుమన్, నూతన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందన లు తెలియజేశారు.

**సంస్థాన్ పాపన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక**

సంస్థాన్ పాపన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా పాపన్నపేటకు చెందిన భట్టు మోహన్ రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాస్కర్, కోశాధికారిగా సంగమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాపన్నపేట మంజీరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర నాయకుడు మిన్ పూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్ శర్మ, సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శివచరణ్ సింగ్, దుర్గాప్రసాద్, సలహాదారులుగా నాగరాజు, మిన్ పూర్ శ్రీనివాస్, నవాత్ బాలకిషన్, పి.సుమన్, అంతు నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా బాలరాజ్, అంతు శ్రీనివాస్, జగదీష్, పి.శ్రీనివాస్, మల్లేశంలు ఎన్నికయ్యారు.

## బిటిరోడ్డు పూర్తిచేయడంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి బీటీరోడ్డు పూర్తి చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్ఎస్ గ్రామకమిటి సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమకు రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో బీఆర్ఎస్ హాయంలో రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డును పూర్తి చేయించడంపై గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యాక్షులు లాయక్, నరేందర్ గుప్తా, వంజరి రాహుల్, కొత్త శ్రీనివాస్, బొడ్డు సుధాకర్, బుద్దుల భిక్షపతి, గుర్రం శ్రీకాంత్‌రెడ్డి, గోత్రాల లక్ష్మి నర్సయ్య, వరిగె కాంతం, పోతుగాని నరేశ్, చాకలి దశరథ, జోగని చంద్రం, మంగలి బాలు, బుడిగె ఆంజనేయులు గౌడ్, కటికె శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేత

మాజీ ఎంపిటిసి స్వప్న కిషోర్ గౌడ్



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండలంలోని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కెలు, హాల్ టికెట్ కవర్ తిమ్మాపూర్ మాజీ ఎంపిటిసి సార స్వప్న కిషోర్ గౌడ్ విద్యార్థులకు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు కష్టపడి 10 జిబి సాధించి మండలంలోని టాపర్ రాయిలపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఎంపీటీసీ సారా శంకర్ గౌడ్, ఆంజగౌడ్, రమేష్ గౌడ్, మొగుల గౌడ్, షేకులు, ప్రతాప్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో మంగళవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పాఠాలు బోధించారు. డిటిడిఓ గా రాఘవ హెచ్‌డబ్ల్యుఓ గా అరవింద్ నాయక్ అటెండర్ గా కృష్ణమూర్తి పీఇటిగా నితిన్ మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌డబ్ల్యుఓ జయరాజ్ ఉపాధ్యాయుల బృందం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గయ్య, నరేందర్, రాజేశ్వరి, మంజుల, వినోద, సత్యా గౌడ్, గేమ్సింగ్, పిఈటి పోనీల్, ఏఎన్ఎం వెన్నెల ఉన్నారు.

## ఉపాధ్యాయుడికి గ్రూప్ -2 రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు

**ప్రజాపక్షం/కొల్చారం:** మారుమూల గ్రామంలో జన్మించి ప్రభుత్వ బడిలో విద్యాభ్యాసం చేసినాస్తి విద్యా: సమం చక్షు:విద్యను మించిన కన్నులు లేవు అన్న చందంగా రాసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగంలో మొదటి లేదా రెండవ ర్యాంకు సాధిస్తూ ఎన్నో ఉద్యోగాలను వదులుకొని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపి గ్రూప్ 2 లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు, మల్టీ జోనల్ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన, జూనియర్ లెక్చరర్ గా బుధవారం ముఖ్యమంత్రిచే అపాయింట్మెంట్ లెటర్ అందుకుంటున్న అపర మేధావి అక్షర దివిటీగా తన విజ్ఞాన కిరణాలను విద్యార్థులకి పంచిన ఆచార్య సూర్యుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంసాన్ పల్లి సోషల్ ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావుకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## పోతారం గ్రామంలో వ్యక్తి అదృశ్యం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మం డలంలోని పోతారం గ్రామానికి చెందిన యువకుడు అదృష్టమైనట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే పోతారం గ్రామానికి చెందిన కత్తి ప్రభాకర్ 30 సం॥ ఈనెల 8న శనివారం రాత్రి కంపెనీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బైక్ పై వెళ్లా డు. డ్యూటీ ముగించుకొని ఉదయం ఇంటికి రాకపోవడంతో కు టుం బ స భ్యులంతా ఆందోళనతో చుట్టుపక్కల, తెలిసిన వారి ఇం ట్లో వెతక గా ఆచూకీ లభించ లేదు. మరుసటి రోజు బంధువుల ఇంట్లో వెతి కి చూడగా ఎలాంటి సమాచారం దొరకకపోవడంతో కు టుంబ సభ్ యులు మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. ప్ర భాకర్ భార్య కోమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** శ్రీవిద్య పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరెస్పాండెంట్ నిట్టలాక్ష్య ప్ప ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా లక్ష్మీ సహస్ర, డీఈవోగా జూలీ, ఎంఈఓ గా ఐషా ఫాతిమా, ప్రిన్సిపల్ గా ఆల్బర్ట్ పైక్, 65 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో చక్కగా పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాజ్, విలాస్, షీలా, దుర్గా, అనురాధ, ప్రియాంక, వసుంధర, ఇందిరా, సుజాత, స్రవంతి, రేణుక, కృష్ణవేణి, వనజ, సునీత, నిర్మల, విజయ, పల్లవి, వసంత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు నిధులు మంజూరు కు హర్షం

మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి రూ.200కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే రోహిత్ రావు కు కాంగ్రెస్ పార్టీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్ కృతజ్ఞతలు తెలుపుతునట్లు మంగళవారం ఒక ప్రకటన తెలియజేశారు. అదే విధంగా నిధుల మంజూరుకు కృషి చేసి సహకరించిన ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మేకల రవి, గూడూరి ఆంజనేయులు ఉన్నారు.

# మున్సిపాలిటీ, రూరల్ ఏరియాలలో ఎల్ఆర్ఎస్ ఈ పేమెంట్ జరిగాయి

## ల్యాండ్ రెగ్యులరైజేషన్ కు సంబందించిన ప్రోసీడింగ్‌లు జారీ చేయడం జరుగుతుంది

### -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః జిల్లాలో లేఔట్ క్రమ బద్దీకరణ పథకం ( ఎల్ఆర్ఎస్ ) కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి స్థాయి పీజు చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు,పంచాయతీ రాజ్ అధికారులతో మంగళవారం టెలీకాన్ఫెరెన్స్ నిర్వహించారు. మంగళవారం అన్ని మున్సిపాలిటీ ల పరిదిలో 76 మంది రూరల్ ఏరియాలో 116 ఎల్ఆర్ఎస్ ఈ పేమెంట్ జరగాయని తెలిపారు. పీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటది వెంట ల్యాండ్ రెగ్యులరైజేషణ్ కు సంబందించిన ప్రోసీడింగ్‌లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తుదారులు పీజు చెల్లించి ప్లాట్లను క్రమబద్దీకరించుకునేందుకు స్వతహాగ ముందుకు వస్తున్నారన్నారు. ప్రతి మండల కార్యాలయంలో ఒక హెల్ప్ డస్క్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యాలయాలకు వచ్చి ఈ పేమేంట్ చేసేవారికి సహాయక చర్యలు అందించాలన్నారు. ఈ నెల (మార్చి) 31 లోపు పూర్తి స్థాయి ఎల్ఆర్ఎస్ పీజుతో పాటు ప్రోరాటా ఓపెన్ స్పేష్ చార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు వర్తింపుజేస్తోందని ప్రచారం చేయాలన్నారు. దరఖాస్తుదారులు సౌకర్యార్థం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థలాల క్రమబద్దీకరణ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. జనసంచార కూడళ్లలో క్రమబద్దీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) బ్యాన్సర్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు. ప్రతిఒక్కరు తప్పని సరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన



రిబేటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 25 శాతం రాయతీ పొందుతారని ప్రచారం చేయాలన్నారు. ఈ టెలీకాన్ఫెరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్‌డిఓలు మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల జగ్గారెడ్డితో ప్రభుత్వకళాశాల విద్యార్థుల ముఖాముఖి

ప్రజాపక్షం/ సదాశివపేట : సదాశివపేట నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయల సంస్థ చైర్మన్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జనరేషన్ జెడ్ అనగా ఇంటర్నెట్ ,స్మార్ట్ ఫోన్స్ సోషల్ మీడియా వంటి సాంకేతిక పరిజ్ఞానం తెలిసి సామాజిక స్పృహ కలిగిన తెలివైన యువత తో కూడిన ఈ జనరేషన్ జెడి వారు రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ చైర్మన్ ను వివిధ ప్రశ్నలు అనగా బాల్యం నుండి రాజకీయ జీవితం వారి వైవాహిక జీవితం మొదలగు ప్రశ్నలు వారిని అడగటం వారు చాలా ఓపికగా విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాదానం ఇవ్వటం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు చివరగా నిర్మల జగ్గారెడ్డి ని తమ ఇంటర్వ్యుకు స్కిల్ ద్వారా అనేక అనేకప్రశ్నలు





వారిని అడిగడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసీ చైర్మన్, జిరామ్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ,రాములు గౌడ్, సదాశివపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఎక్స్ చైర్మన్ కౌన్సిలర్ జి.రవి విశ్వనాథం , సుబాస్, నాగరాజు, కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దులు మురళీ కృష్ణ, శకుంతల సర్వయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టం ప్రకారం గ్రాట్యుటీ డబ్బులు చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం/ సదాశివపేట : జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఎంఆర్ఎఫ్ యాజమాన్యం ట్రైనీ కార్మికుల మధ్య చర్చలు నిర్వహించారు. ట్రైయిని కార్మికులకు ,కాంట్రాక్టు కార్మికులుగా తీసుకోవాడానికి యజామాన్యం అంగీకరించారు. జిల్లాలోని సదాశివపేట లో గల ఎంఆర్ఎఫ్ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తుంది ట్రైయిని కార్మికుల మధ్య తలెత్తెన వివాదం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జోక్యంతో జరిగిన చర్చల్లో ఒక కొలిక్కి వచ్చాయి. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తన కార్యాలయం ఓఎంఆర్ఎఫ్ ట్రైయిని కార్మికులు ,కంపెనీ యాజమాన్యంతో సోమవారం సాయంత్రం చర్చలు జరిపారు. ట్రైనీ కార్మికుల తమ ఇష్టాపూర్వకంగా కంపెనీలో పనిచేయదలుచుకుంటే వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. సమాన పనికి సమాన వేతనం



చట్టం ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. వారి పనితీరు అర్హతలను బట్టి వారికి వేతనం రూపం లో18 వేల నుండి 24 వేల వరకు ఇవ్వడానికి కంపెనీ యజమాన్యం అంగీకరించింది. కాంట్రాక్టు కార్మికులుగా 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ట్రైనీ కార్మికులకు గతంలో యాజమాన్యం, ఇచ్చిన హామీ మేరకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలు యాజమాన్యం జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ రవీందర్ రెడ్డి కార్మిక సంఘం ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లిలో ధర్మసభ

ప్రజాపక్షం/కొమురవెల్లిః శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమనాథ స్వయంభూలింగ దర్శనం కోసమై ధర్మప్రియులైన భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల, గుడిమెట్ గ్రామము బయలుదేరి పాదయాత్ర కామారెడ్డి, జిల్లా మార్గమాధ్యంలో రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి తిరుమల కళ్యాణ మండపంలో ధర్మ సభ ఏర్పాటు చేసి శ్రీ సిద్ధాంత శిఖామణి పారాయణం చేసి మహాదేవా స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మం రక్షించడం హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలని గో సంరక్షణకు అందరూ నడుం బిగించాలని తెలిపారు.మాతృదేశమును, తల్లిదండ్రులను దైవంతో సమానంగా ఆరాధించాలని మనిషికి ధ్యానంతోనే ప్రశాంతత కలుగుతుందని, ప్రతి జీవిలో పరమాత్మని దర్శించుకోవాలని సందేశం ఇచ్చారు.మత మార్పులను ప్రోత్సహించరాదని హిందూ మతం మారిన వాడు ప్రాణం పోయిన వాడితో సమానమని చెప్పారు.యాదాద్రి జిల్లా కొలనుపాక పుణ్యక్షేత్రానికి 12వ తేది బుధవారం చేరుకుంటారు.అనంతరం స్వామి వారికి వీరశైవ లింగాయత్ సభ్యులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర వీరశైవ సమాజము నాయకులు మహాదేవుని శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు పడుగన్న గారి నాగయ్య, ఆలయ స్థానాచారి పడిగన్న గారి మల్లయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# రామరావు అంత్యక్రియలకు రూ. 10వేలు విరాళం

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: పెయింటర్ రామరావు అంత్యక్రియలకు హెడ్లైన్ సంగారెడ్డి ఆల్ పెయింటర్ అసోషియేషన్ ఆద్వర్యంలో రూ. 10వేలు విరాళంగా రామరావు కుమారినికి అందజేసారు. కార్మికులంతా కలసి తమకు తోచిన సహకారం రామరావు కుమారునికి అందజేసారు. పాల్గొన్న వారిలో అద్యక్షులు ఏ వెంకటేశం, ఉపాద్యక్షులు, ఎండి సాబీర్, కార్యదర్శి, బి.నరేందర్, ఉప కార్యదర్శి వి.నర్సింలు, కోశాధికారి టీ. సాయిలు, సలహాదారులు,సిహెచ్ భుజంగం, ఏ వినయ్, కుమార్, కె. వీరన్న ఎండి షఫి .జె చక్రవర్తి , ఎం .నర్సింలు మిగతా పెయింటింగ్ సభ్యులు కూడా అందరూ పాల్గొన్నారు.

# పేటలో ఆంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/ సదాశివపేట : పట్టణ పరిధిలోని ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలోని సంజీవని పర్వత అంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆద్వర్యంలో మంగళవారం నాడు ఆలయంలో స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీలోని మహిళ 108 కళాశాలతో ఊరేగింపుగా హనుమాన్ మందిరం చేరుకుని 108 కళాశాలతో అభిషేకం హనుమాన్ విగ్రహానికి చేయడం జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం చందనం పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నభక్తులు ఆలయ కమిటీ ఆద్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు.

# అగ్గితెగులును ప్రారంభదశలోనే నివారణ చర్యలు చేపట్టాలి...

### ✻ ఎడిఎ పద్మ,ఎఒ శ్రీనాథ్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: వరి పంటలో అగ్గితెగులును ప్రారంభదశలోనే గుర్తించాలని,లేని పక్షంలో అది పంటకు తీవ్ర నష్టాన్ని కలగజేస్తుందని సిద్దిపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామంలో అగ్గి తెగులు సోకిన తిరుపతిరెడ్డి వరి పంటను ఎఒ శ్రీనాథ్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల నుండి రాత్రిళ్లు ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడం,ఆకులపై మంచు కమ్ముకోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని,నత్రజని అధికంగా ఉపయోగించడం వలన అగ్గితెగులు లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. తెగులును ప్రారంభదశలోనే గుర్తించి నివారణ చేపట్టాలని సూచించారు. బూడిద రంగు మచ్చలు,చుట్టూ ఇటుక రంగుతో ఉండి,క్రమేనా ఆకు మొత్తం విస్తరిస్తూ ఎండిపోతుందన్నారు. అగ్గితెగులును గుర్తించినట్లయితే నత్రజని వినియోగాన్ని వాయిదా వేసి,పొలంలో సరిపడా నీరు నిల్వ ఉండేటట్లు చూసుకోవాలన్నారు.

# ఎండిన పంటలకు రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: సాగునీరు లేక ఎండిపోయిన పంటలకు రూ.50వేల నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డితో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల దూరదృష్టి లేని కారణంగా పంటలకు నీళ్లు ఇవ్వలేని అసమర్థ పాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోయిన పంటలను గుర్తించి యుద్ద ప్రాతిపధికన ఒక ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుగుల రమేష్, దేవరాయ ఎల్లయ్య, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, మైపాల్, నవీన్, పెండెం నాగేష్, దొంతుల చంద్రమౌళి, గణేష్, రాంబాబు, శ్రీనివాస్, నరేష్, కేశయ్య, పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పరిశీలన

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, పోచన్నపేట గ్రామ పంచాయితి కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్లాట్‌ల క్రమబద్దీకరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పింకేష్‌కుమార్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారు పూర్తిస్థాయి రుసుము చెల్లించి ప్లాట్‌ల క్రమబద్దీకరణ చేసుకోవాలని, ఈనెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతోపాటు ప్రోరాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25శాతం రాయితీని వర్తింపచేస్తుందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకుని లబ్దిపొందాలన్నారు. ఈ పరిశీలనలో జేసి వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో స్వరూప, డీఏవో రామారావు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుందర్‌రాంరెడ్డి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తీటకూరి దశరథ తల్లి బుచ్చమ్మ ఇటీవల మృతిచెందగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ డైరక్టర్ బిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్, నాయకులు హనుమంతు, మల్లారెడ్డి, నర్సింహులు, కిష్టయ్య, మహేస సంపత్, వెంకటేశ్వర్లు, లాలు నాయక్, సుధాకర్, అనిల్, తదితరులున్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి





ప్రజాపక్షం/పాలకుర్తి: వేసవిలో నియోజవకర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికలు తయారుచేసుకోవాలన్నారు. వీఆర్ఎస్ పనులను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటికే చేపట్టిన గ్రామీణ నీటి సరఫరా పథకాలను వేగంగా పూర్తి చేసి వాటి అమలులో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం అనే దృక్పథంతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**చదువుతోపాటు క్రీడలలో రాణించాలి-ఎమ్మెల్యే**

చదువుతోపాటు క్రీడలలో సత్తా చాటుతూ పాలకుర్తి కీర్తిని ప్రపంచానికి చాటా చెప్పాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన గూడ రవీందర్ కూతురు శ్రీచైతన్య జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందని అభినందించి ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు శ్రీచైతన్యను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ కొమురయ్య, గూడ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని జీర్ణించుకోలేకనే వ్యక్తిగత విమర్శలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎమ్మెల్యే ఎన్నికల్లో దయాకర్‌రావు ఓటమిని జీర్ణించుకోలేకనే ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా సమస్యలపై మాట్లాడి ప్రతిపక్షంలో హుందాతనంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు ప్రజల కోసం అనునిత్యం సేవ చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం కాలువల పూడిక తీయించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత వారికే దక్కుతుందన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, పార్టీ నాయకులు కమ్మగాని నాగయ్య, యాకసోమయ్య, సుధీర్‌రెడ్డి, యాకాంతరావు, యాకయ్య, గాదెపాక భాస్కర్, మహేందర్‌రెడ్డి, భార్గవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా కలకుంట్ల రాజును, ఉపాధ్యక్షునిగా పుప్పాల కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కలకుంట్ల రాజు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థుల అభివృద్ధి, హక్కుల కోసం కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన కులపెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు చిలువేరు ఉప్పలయ్య, దండబోయిన రాములు, బాషబోయిన బాలరాజు, పండుగ కనకయ్య, సుంకరి ఉప్పలయ్య, చిలువేరు సంపత్, మహేందర్, సాంబరాజు, కొమురెల్లి, తరుణ్, ఉప్పలయ్య, కనకయ్య, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చెయ్యొద్దు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** విష కాలుష్యాన్ని వెదజల్లే డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలో, గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన మార్వాడి సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పచ్చని పంటలతో కళకళలాడే ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి విషపూరితంగా మార్చొద్దని హెచ్చరించారు. డంపింగ్ యాడ్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని లేకుంటే ఈ ప్రాంత ప్రజలను కలుపుకొని పోయి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతమని వారు హెచ్చరించారు. ఈ దీక్షలో కూర్చున్న వారు రమణ రావు, బిక్షపతి, మార్వాడి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో ఇల్లందకుంట వాసికి 95వ ర్యాంకు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాలలో ఇల్లందకుండ మండల వాసి కాంతాల సాయి ప్రశాంత్ రెడ్డి స్టేట్ 95 వ ర్యాంకు సాధించాడు. ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన కాంతాల మల్లారెడ్డి రజిత దంపతుల కుమారుడైన సాయి ప్రశాంత్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. గతంలో గ్రూఫ్ 4 ఫలితాల్లోనూ ఉద్యోగం సంపాదించాడు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కుటుంబానికి చెందిన సాయి ప్రశాంత్ అంతటితో ఆగకుండా గ్రూప్ 2 లో కష్టపడి చదివి స్టేట్ 95వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు, విస్‌డమ్, చాణక్య డిగ్రీ కళాశాలల యాజమాన్యం ప్రశాంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి పక్షనాయకులా కండ్లు తెరువండి

రూ.800కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ కుమార్



**ప్రజాపక్షం/లింగాలఘణపుర్:** పది సంవత్సరాల పాలనలో జరుగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలో జరుగుతుందని,నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రూ.800 కోట్లు ప్రారంభించటం జరుగుతుందని, నియోజకవర్గం అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంతగానో కృషి చేస్తున్నాడని ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు కండ్లు పెట్టి చూడాలని మార్కెట్ వైస్ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ (నర్సింహులు) అన్నారు. మండలంలోని నెల్లూట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం మచ్చలేని నాయకుడు అని, మండల ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాడని అన్నారు. ఈ నేల 16 న జరిగే బహిరంగ సభకు ప్రతి భూత్ నుండి 150 మందిని తీసుకరావాలని సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు దిలీప్ రెడ్డి, జిల్లా మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రథమ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



**ప్రజపక్షం/ధర్మసాగర్:**హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని రాయగూడెం గ్రామములో నెలకోల్పిన శ్రీసోమలింగేశ్వర స్వామి దేవలయంలో ఈనేల 13 న గురువారం రోజున ప్రథమ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య,సోమలక్ష్మి అన్నారు.మంగళవారం రాయగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాయగూడెంలో గ్రామములో తెలంగాణలో అతిపెద్ద శ్రీసోమలింగేశ్వర స్వామి దేవలయం నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు.ఈనేల 13,గురువారం రోజున ప్రథమ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి పూజ,రుద్రాభిషేకం,రుద్రహోమం నిర్వహించటం జరుగుతుందని భక్తులు సహయ సహకారాలు అందించి ఈనేల 13,గురువారం రోజునభక్తులు ప్రథమ బ్రహ్మోత్సవాలను విజవంతం చేయాలని కోరారు.

# చెస్ పోటీల్లో న్యూ కౌటిల్యాస్ విద్యార్థి విజయ కేతనం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** యునైటెడ్ వరంగల్ జిల్లా ఓపెన్ టూ ఆల్ చెస్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను హన్మకొండలో నిర్వహించారు. ఈ పోటీల్లో వరంగల్ కరీమాబాద్ న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ హైస్కూల్ విద్యార్థి విశ్వజిత్ జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కోడెం శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ.. శారీరకమైన ఆటలతో పాటు ఏకాగ్రతను పెంచే చెస్ లాంటి ఆటలను చిన్న వయస్సు నుంచే అలవాటు చేయాలన్నారు. కథల పుస్తకాలు, రామయణ, భాగవతం వంటి పుస్తక పఠనం వల్ల మెదడు చురుకుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ న్యాయవాదిగా గీతారెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది రూపిరెడ్డి విశ్వగీతారెడ్డిని కరీంనగర్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా (న్యాయవాదిగా) నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. సీనియర్ న్యాయవాది అయిన గీతారెడ్డి గతంఓ ప్లీడర్ (జిపి)గా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉన్నారు. మున్సిపల్ పక్షాన కోర్టుల్లో గీతారెడ్డి వాదనలు వినిపించనున్నారు. గీతారెడ్డి నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎడమ శ్రీరంగారెడ్డి, ఉప్పుల అంజనీ ప్రసాద్, రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆత్మకూరు ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు నుంచి వరంగల్ వెళ్ళే ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించి, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ తమ, తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయవద్దని సూచించారు.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ విద్యార్థినికి బంగారు పతకం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్‌ఫూ పెద్దపల్లి వారి ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంటులో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థిని తపస్విని బంగారు పతకం సాధించింది. ఈ టోర్నమెంటులో ఏడు రాష్ట్రాలకు చెందిన విధ్యార్థిని, విధ్యార్థులు తెలంగాణలోని పలు జిల్లాల విధ్యార్థులు పాల్గొనగా తపస్విని కుంగ్‌ఫూ 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విధ్యార్థిని తపస్వినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విధ్యాధికారి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీవేణి, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రజాభివృద్ధికి బాటలు

### 9 కోట్ల10 లక్షల నిధులతో అభివృద్ధికి శ్రీకారం

### 16 గ్రామాలలో సుడిగాలి పర్యటనతో శంకుస్థాపనలు ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/చిట్యాల:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల అభివృద్ధికి బాటలు వేసే విధంగా అంకితభావంతో పనిచేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలో పలు గ్రామాలలో ఎంఎల్ఏ గండ్ర సత్తన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, గ్రావెల్ ఫిల్లింగ్, గ్రౌండ్ లెవెలింగ్ పనులు గోపాలపురం, ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్, తిరుమలాపురం, వెంకట్రావుపల్లి మోడల్ స్కూల్, చిట్యాల, నవాబుపేట, సిఆర్పల్లి, కైలాపూర్, బౌసింగ్ పల్లి, గాంధీనగర్, నైన్ పాక, వరికోల్ పల్లి, చైన్ పాక, వెంచరామి గ్రామాలలో 9 కోట్ల 10 లక్షల నిధులతో సుడిగాలి పర్యటనగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే చిట్యాల ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో 14 మంది చిట్యాల మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు,మండలానికి చెందిన లబ్ధిదారులకు 34 చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ, గత పాలకులు సంక్షేమ పథకాలు గాని అభివృద్ధి కార్యక్రమాలు గాని చేయకుండా గాలికి వదిలేసి అభివృద్ధి అంటూ డబ్బా కొట్టుకున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వందలాది కోట్ల నిధులు భూపాలపల్లి నియోజకవర్గానికి తీసుకొచ్చి విద్య, వైద్యం, రైతాంగానికి అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామని వ్యక్తపరిచారు. మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలని ప్రత్యేక నిధులు ప్రభుత్వం పటిష్టంగా ప్రవేశపెడుతుందని, రైతుల పంట పొలాలకు నీరు అందించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని త్వరలోనే కొన్ని గ్రామాల వారిగా నీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తహశీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, డిఈ వెంకన్న, ఈ ఈ కరుణ,రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్,దబ్బేట రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకోంరు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఏకు రవీందర్, గుండెపు రెడ్డి, రామ్ రెడ్డి, సూర నరేందర్, పర్లపల్లి కుమార్, గజ్జి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కోటంచలో గజ వహనాసేవ



**ప్రజాపక్షం/రేగొండ** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని రేగొండ మండలం కొడవటంచ గ్రామం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము, నందు బ్రహ్మోత్సవముల లో భాగంగా స్వామివారిని గజవాహన వాహనం పై దేవాలయ మాఢ వీధుల గుండా ఊరేగింపు చేయడం జరిగినది. అదే విధంగా సాయంత్రం చంద్రవాహన సేవ ను నిర వ్వహించడం జరిగిందని, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి ఈఓ మహేష్ లు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండల కేంద్రంలో పారిశుద్ధ్యం పనులు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలం సందర్భంగా గ్రామంలో నివసించే ప్రజలకు ఎలాంటి దుర్వాసన రాకుండా వ్యాధులు రాకుండా ప్రజలకు త్రాగునీరు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా గ్రామాల్లో ఉన్న కార్యదర్శులకు పనులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి దామోదర్ ఆధ్వర్యంలో గ్రామంలో చెత్తాచెదారం లేకుండా సైడ్ కాలువలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని గ్రామ సఫాయిలతో ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారని తొలగిస్తున్నామని కార్యదర్శి అన్నారు. గ్రామంలో ప్రజలకు వేసవికాలం సందర్భంగా త్రాగునీరు ప్రతిరోజు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది గ్రామ సఫాయిలు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న రింగ్ రోడ్డు పనులు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి** :గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామ మధ్యల నుండి దుబ్బ గూడెం వరకు రింగ్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాష్ట్ర మంత్రి సీతక్క జనవరి 02 శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వెనువెంటనే త్వర త్వరగా పనులు అవుతున్నందుకు కాలనీవాసులు, గ్రామస్తులు పెద్దలు సంతోష పడుతున్నారు. దీని అంచనా విలువ ఒక కోటి నాలుగు లక్షలు, వర్షాకాలం వచ్చిందంటే మోకాళ్ళ లోతు మంటకు బురద దిగేది, ద్విచక్ర వాహనాలకు, చాలా ఇబ్బందిగా ఉండేది. ఈ పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ నుండి స్కూలుకు వచ్చే పిల్లలు ఒక కిలోమీటర్ దూరం నడవాల్సి ఉంటుంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఈ ప్రాంతం వైపే ఉంది కస్తూర్బా ఉపాధ్యాయులు అందరూ ఈ మార్గం నుండే వెళ్లాల్సి ఉంటుంది. వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడేది. ఇప్పుడు ఆ ఇబ్బంది తప్పిందని ఉపాధ్యాయులు విద్యార్థులు సంతో షం వ్యక్తం చేస్తున్నారు. చల్వాయి బస్టాండు నుండి కస్తూర్బా బాలికల విద్యాలయం వరకు ఒక కిలోమీటర్ల దూరం ఈ విద్యార్థులు నడిచి వస్తున్నారు. వారికి ఇక నుండి ఆ బాధ తప్పింది. ఈ రోడ్డు వేస్తున్నందుకు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కకు చల్వాయి. గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చల్వాయి గ్రామంలో పోచంపల్లి గడ్డ ఎప్పుడో పురాతనంగా ఏర్పడింది. అయితే ఇప్పటివరకు కనీసం ఒక విద్యుత్ దీపాలు లేకపోవడం గమనార్హం. దాదాపు 600 మీటర్లు విద్యుత్తు లైను లేదు అంటున్నా రు. ఇటీవల చీకట్లో వెళ్తే ఒక వ్యక్తి పాము కాటు బారిన పడిందని గ్రామ ప్రజలు అంటున్నారు. మాకు దయచేసి విద్యుత్ లైన్ కూడా వేయించండి అని పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సీతక్క విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు వేయడం చాలా సంతోషం ఉంది అదేవిధంగా విద్యుత్ లైన్ కూడా వేస్తే మేము శీతక్క కు రుణపడి ఉంటామని ఆ కాలనీవాసులు తెలియజేస్తున్నారు. అతి త్వరలోనే ఈ రోడ్డు పూర్తవుతుందని అధికారులు తెలియజేస్తున్నారు. ఐటిడి డిఈ వీరభద్రం, ఈ ఈ ప్రశాంత్, ఏఇ జ్యోతి ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



**ప్రజాపక్షం/కాటారం:** హత్య కేసులో నేరం రుజువు కావంతో నిందితుడు కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన మారుపాక అశోక్‌కు జీవిత ఖైదు,పది వేల రూపాయలు జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు మంగళవారం తీర్పునిచ్చారు.వివరాలిలా ఉన్నాయి కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు మారపాక అశోక్,మారపాక నాగరాజు ఆస్తి పంపకాలలో వచ్చిన తగాదాలతో త్రాగుడుకు బానిసైన నిందితుడు మారపాక అశోక్ 2019వ సంవత్సరం మే 10 వ తేదీన ఇంటి స్థలం విషయంలో తన అన్న నాగరాజుతో గొడవకు దిగి ఖాళీ బీరు సీసాపగులగొట్టి తన అన్న ఐన నాగరాజు గొంతులో పొడవడంతో మృతిచెందాడు.మృతుని భార్య మారుపాక సరిత ఇచ్చన ఫిర్యాదు మేరకు కాటారం పోలీస్టేషన్‌లో అప్పటి ఎస్‌హెచ్ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహేందర్ కేసు నమోదు చేసుకున్నారు.అప్పటి సిఐ శివప్రసాద్ నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.అనంతరం సిఐ హతీరాం ఆధ్వర్యంలో పూర్తి దర్యాప్తు చేసి సాక్ష్యాదారాలతో చార్జిషీటు దాకలు చేసారు.కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వానిపించారు.కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు రమేష్,వినోద్‌సాక్షులను సరైన సమయంలో ప్రవేశపెట్టారు.నిందితునిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డిఎస్పీ రాంమ్మోహన్ రెడ్డి,సిఐ నాగర్జున రావు,స్సై అభినవ్,అప్పటి అధికారులను భూపాపల్లి ఎస్పీ కిరణ్ ఖరె అభినందించారు.

## వాటర్ సమస్యపై మున్సిపాలిటీలో కాల్ సెంటర్ ఏర్పాటు

### కమిషనర్ బిర్రు శ్రీనివాస్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం భూపాలపల్లి పట్టణంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ఉండడానికి మున్సిపాలిటీలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. నీటి సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు/ వినతుల కోసం మున్సిపల్ కార్యాలయం లో కాల్ సెంటర్ నెంబర్ 8978180036 ఏర్పాటు చెయ్యడమైనదని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కావున పట్టణ ప్రజలకు నీటికి సంబంధించి ఇబ్బందులు ఉన్నచో పైన తెలిపిన నెంబర్ సంప్రదించగలరని కమిషనర్ శ్రీనివాస్ సూచించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు కు గురుకులాలకు కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దాంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మేస్ చార్జీలు పెంచామని ప్రకటించినది కానీ అవి అమలు కావడం లేదని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు కాలం నుంచి హాస్టల్స్ మేస్ బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని వారు సందర్భంగా తెలిపారు. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుండి వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదు అని వారు అన్నారు. తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ సకినాల వికాస్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య





**ప్రజాపక్షం/చిట్యాల:**మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన మోత్కూరి కుమార స్వామి (35) తనకున్న మూడు ఎకరాల భూమిలో గత రెండు సంవత్సరాల నుండి పత్తి, మిర్చి పంట వేయగా పంటలు సరిగా ఎల్లక పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పులు ఎక్కువై మానసికంగా ఇబ్బందులకు గురై ఆవేదన చెంది తెచ్చిన అప్పులు తీరక మనస్థాపానికి చెంది మంగళవారం తెల్లవారుజామున తన మొక్కజొన్న చేను వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి యువ రైతు కుమార స్వామి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి మోత్కూరి సారయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల టు ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.